## కొల్లాపూర్‌కు 'పాలిటెక్నిక్ కళాశాల'

కొల్లాపూర్ రూరల్, అక్టోబర్ 6 : కొల్లాపూర్ సాంకేతిక విద్యానిలయంగా మారనున్నది. ఇప్పటికే ఉద్యానవన పాలిటెక్నిక్ కళాశాల మంజూరు కాగా విద్యా సంవత్సరం కూడా ప్రారంభమైంది. కాగా గత నెల కొల్లాపూర్ బహిరంగ సభలో ఎమ్మెల్యే బీరం కోరిక మేరకు సీఎం కేసీఆర్ పాలిటెక్నిక్ కళాశాల ఏర్పాటుకు హామీ ఇచ్చారు. ఈక్రమంలో పాలిటెక్నిక్ కళాశాలను మంజూరు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు విడుదల చేసింది. దీంతో కొల్లాపూర్ ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. పాలిటెక్నిక్ కళాశాల ఏర్పాటుపై నియోజకవర్గ మేధావులు, విద్యావంతులు సీఎం కేసీఆర్, ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రీ, పోస్ట్ మెట్రిక్ స్కాలర్‌షిప్ దరఖాస్తులు షురూ

కొల్లాపూర్ రూరల్, అక్టోబర్ 6 : ఐదో తరగతి నుంచి పదో తరగతి చదువుతున్న విద్యార్థులు ప్రీ, పోస్ట్ మెట్రిక్ స్కాలర్‌షిప్ కోసం దరఖాస్తు చేసుకోవాలని మండల ప్రీ మెట్రిక్ స్కాలర్‌షిప్ ఎంక్వయిరీ అధికారి సత్యనారాయణయాదవ్ శుక్రవారం ప్రకటనలో పేర్కొన్నారు. అర్హులైన వారు ఆన్‌లైన్‌లో లేదా తాము చదివే స్కూల్‌లో నమోదు చేసుకోవాలని సూచించారు. ఒక్కసారి ఆన్‌లైన్‌లో నమోదు చేసుకుంటే రెన్యువల్ మాత్రమే ఉంటుందన్నారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## సీసీఐ ఆధ్వర్యంలో పత్తి కొనుగోళ్లు

అమ్రాబాద్, అక్టోబర్ 6 : భారత పత్తి సంస్థ(సీసీఐ)మినిస్ట్రీ ఆఫ్ టెక్స్‌టైల్స్ ఇండియా ఆధ్వర్యంలో 2023–24 వానకాలం సీజన్ నుంచి పత్తి కొనుగోలు చేస్తారని, పారదర్శకత నిమిత్తం ఆధార్ ప్రామాణీకరణ తప్పనిసరి అని మన్ననూర్ ఏఈవో సీతారాం శుక్రవారం తెలిపారు. ఆధార్ ప్రామాణీకరణ చేసిన రైతుకే మద్దతు ధర రూ.7,020 లభిస్తుందని తెలిపారు. తేమ 8–12 శాతం ఉండాలని తెలిపారు. వేలిముద్ర నాణ్యత తక్కువ ఉన్న వారికి కంటిశుక్లాలు(ఐరిష్) లేదా రికగ్నేషన్ విధానం ద్వారా ఆధార్ అనుసంధానంతో పత్తి పంట కొనుగోలు చేస్తారని చెప్పారు. వేలిముద్రలు, ఐరిష్, ఫేస్ రికగ్నైజేషన్ విజయవంతం కాని రైతులకు వన్‌టైమ్ పాస్‌వర్డు(ఓటీపి) లేదా ఆధార్ క్యూఆర్ కోడ్ ద్వారా ప్రామాణీకరిస్తామని తెలిపారు. అనంతరం పత్తి పంట కొనుగోలు చేసి ఆధార్‌తో లింకు చేయబడిన బ్యాంకు ఖాతాలోనే డబ్బులు జమ చేస్తారని వివరించారు. బ్యాంక్ ఖాతాకు ఆధార్ లింక్ లేకపోతే డబ్బులు జమకావని, రైతులందరూ అనుసంధానం చేసుకోవాలని ఆయన తెలిపారు.

## విద్యార్థినులకు ఆత్మరక్షణపై శిక్షణ




కొల్లాపూర్ కేజీబీవీలో శిక్షణ పొందుతున్న విద్యార్థినులు

కొల్లాపూర్ రూరల్, అక్టోబర్ 6 : కొల్లాపూర్ పట్టణంలోని కేజీబీవీ పాఠశాలలో శుక్రవారం జిల్లా మహిళ సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో బాలికలకు ఆత్మ రక్షణ శిక్షణ నిర్వహించారు. బేటీ బచావో బేటీ పడావో కార్యక్రమంలో భాగంగా శిక్షణ ఇస్తున్నట్లు నిర్వాహకులు సునీత, అనిత, ఎస్‌వో స్వర్ణలత తెలిపారు. జిల్లాలోని అన్ని కేజీబీవీల్లో ఈ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. బాలికలకు ఆత్మరక్షణ శిక్షణతో ఆత్మస్థైర్యం పెరుగుతుందన్నారు.

## వ్యాధులపై అవగాహన



అమరగిరి చెంచుగూడెంలో వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న సిబ్బంది

కొల్లాపూర్ రూరల్, అక్టోబర్ 6 : మండలంలోని అమరగిరి చెంచుగూడెంలో శుక్రవారం కొల్లాపూర్ వైద్య బృందం సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించారు. రక్త పరీక్షలు నిర్వహించి సీజనల్ వ్యాధులపై తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. పగటి పూట దోమకాటుకు గురికాకుండా ఉండాలని, దోమతెరలు వాడుతూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. నీళ్లు నిల్వ లేకుండా చూడాలని, కాచి చల్లార్చిన నీళ్లను తాగాలన్నారు. జ్వరం తీవ్రత ఎక్కువగా ఉంటే వైద్యులను సంప్రదించాలన్నారు. కార్యక్రమంలో సబ్ యూనిట్ ఆఫీసర్ రామ్మోహన్, హెల్త్ అసిస్టెంట్ ప్రభాకర్, ఉమాపతిరెడ్డి, ఉపసర్పంచ్ మల్లేశ్ తదితరులున్నారు.

# పల్లెల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం



మహిళలకు బతుకమ్మ చీరలు అందజేస్తున్న ఎమ్మెల్యే బీరం

కోడేరు, అక్టోబర్ 6 : ప్రభుత్వం పల్లెల సర్వతోముఖాభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తున్నదని ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని బావాయిపల్లిలో రూ.6కోట్లతో వాగుపై, ఎత్తంలో రూ.3కోట్లతో పెద్ద చెరువు అలుగుపై వంతెనల నిర్మాణానికి ఎమ్మెల్యే శుక్రవారం శంకుస్థాపన చేసి మాట్లాడారు. అభివృద్ధిలో ఇతర రాష్ట్రాలకు తెలంగాణ ఆదర్శంగా నిలుస్తున్నదన్నారు. బావాయిపల్లిలో ప్రతి ఏటా వానకాలం వస్తే వాగులో రాకపోకలకు తీవ్ర అంతరాయం కలిగేదన్నారు. ఈ విషయాన్ని సీఎం కేసీఆర్‌కు వివరించి నిధులు మంజూరు చేయించానన్నారు. సింగోటం నుంచి ఎత్తం వరకు రోడ్డును పూర్తి చేశామని, నాగులపల్లి రోడ్డును కూడా సాధ్యమైనంత త్వరగా పూర్తి చేయిస్తానని హామీ ఇచ్చారు. మసీదు మరమ్మతులకు రూ.2.50లక్షలు, శ్రీకృష్ణుడి ఆలయ నిర్మాణానికి రూ.10లక్షలు మంజూరు చేయించానన్నారు. గతంలో ఓ నాయకుడు గ్రామాల్లో వాల్‌పోస్టర్లు వేస్తూ కొల్లాపూర్‌ను తానే అభివృద్ధి చేస్తున్నానని, సోమశిల–సిద్ధేశ్వరం వంతెన హైవే రోడ్డును తాను మంజూరు చేయించినట్లు తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని విమర్శించారు. దొంగ నాయకులతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అనంతరం మహిళలకు బతుకమ్మ చీరలు, యువకులకు కేసీఆర్ క్రీడా కిట్లు అందజేశారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు దూరెడ్డి రఘువర్ధన్‌రెడ్డి, మార్కెట్‌కమిటీ చైర్మన్ కిషన్‌నాయక్, సింగిల్‌విండో చైర్మన్లు చిన్నారెడ్డి రాజేందర్‌గౌడ్, బీఆర్‌ఎస్ మండల అధ్యక్ష కార్యదర్శులు రాజశేఖర్‌గౌడ్, రాజవర్ధన్‌రెడ్డి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం

పెద్దకొత్తపల్లి, అక్టోబర్ 6 : గ్రామాల అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి కేసీఆర్ నిధులు మంజూరు చేస్తున్నారని ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి అన్నారు. మండలంలోని జొన్నలబొగుడలో రూ.16లక్షలతో నిర్మించిన గ్రామపంచాయతీ భవనాన్ని ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి, సర్పంచ్ ఇందిరతో కలిసి శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధికి తనవంతు కృషి చేస్తున్నామన్నారు. తప్పుడు మాటలు ప్రచారం చేసే వారికి నమ్మొద్దని ప్రజలకు సూచించారు. అనంతరం మహిళలు, కార్యకర్తలతో ర్యాలీ నిర్వహించి ఆంజనేయస్వామి ఆలయంలో పూజలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేను సర్పంచ్ భారీ గజమాలతో సన్మానించారు. కార్యక్రమంలో రైతుబంధు సమితి మండల అధ్యక్షుడు నాగరాజు, ఉపసర్పంచ్ చిన్న బుజ్జమ్మ, మాజీ ఎంపీపీ వెంకటేశ్వరరావు, ఎంపీడీవో కృష్ణయ్య, సింగిల్‌విండో చైర్మన్ రాజాగౌడ్, నాయకులు ఉన్నారు.

### అభివృద్ధికి ఆకర్షితులై..

పెద్దకొత్తపల్లి, అక్టోబర్ 6 : మండలంలోని వెన్నచర్ల గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ భర్త కరుణాకర్, లింగస్వామిగౌడ్, శ్యాంతోపాటు పలువురు ఆ గ్రామ మాజీ సర్పంచ్ పవన్‌కుమార్‌శర్మ ఆధ్వర్యంలో కారెక్కారు. కొల్లాపూర్ క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం వారు గులాబీ తీర్థం పుచ్చుకున్నారు. వారికి ఎమ్మెల్యే కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో చేపడుతున్న అభివృద్ధిని చూసి బీఆర్‌ఎస్ పార్టీలో చేరుతున్నారని తెలిపారు. పార్టీలో చేరిన ప్రతి కార్యకర్తకూ అండగా ఉంటానన్నారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు తదితరులున్నారు.

### గౌడ సంఘానికి భవనం మంజూరు చేయాలి

పెద్దకొత్తపల్లి, అక్టోబర్ 6: మండల కేంద్రంలో గౌడ సంఘం భవన నిర్మాణానికి స్థలం మంజూరు చేయాలని ఎమ్మెల్యేకు ఆ సంఘం నాయకులు శుక్రవారం వి నతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆ సంఘం అధ్యక్షుడు సాయికుమార్‌గౌడ్ మాట్లాడుతూ గౌడ కులస్తులకు కమ్యూనిటీ భవనం, అందుకు స్థలాన్ని మంజూరు చేయాలని కోరారు. వినతి పత్రం అందజేసిన వారిలో సంఘం నాయకులు ఉదయ్‌గౌడ్, ప్రసాద్‌గౌడ్, చంద్రశేఖర్‌గౌడ్, తదితరులున్నారు.

# ఆదరించిన పార్టీకి వెన్నుపోటు

- బీఆర్‌ఎస్‌ను వీడిన వారిని ప్రజలు క్షమించరు
- ఎంపీపీ, జెడ్పీటీసీలపై బీఆర్‌ఎస్ నాయకులు ఫైర్




ఉప్పునుంతలలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్‌ఎస్ నాయకులు

ఉప్పునుంతల, అక్టోబర్ 6 : ఉద్యమంలో పాల్గొనకుండా అనామకులుగా ఉన్న ఎంపీపీ అరుణానర్సింహారెడ్డి, జెడ్పీటీసీ ప్రతాప్‌రెడ్డిని అందలం ఎక్కిస్తే తల్లిలాంటి బీఆర్‌ఎస్ పార్టీకి ఎగనామం పెట్టిన వారికి ప్రజాక్షేత్రంలో తగిన గుణపాఠం తప్పదని బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు రవీందర్‌రావు, సింగిల్‌విండో చైర్మన్ భూపాల్‌రావు, పాలశీతలీకరణ కేంద్రం చైర్మన్ గోపాల్‌రెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. శుక్రవారం ఉప్పునుంతలలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. జెడ్పీటీసీ స్వగ్రామం ఉప్పరిపల్లి, ఎంపీపీ స్వగ్రామం గట్టుకాడిపల్లిలో ఒక్క బీఆర్‌ఎస్ కార్యకర్త కూడా వారి వెంట వెళ్లలేదన్నారు. డబ్బున్న నాయకుడు, ప్రజలకు సేవ చేస్తాడన్న ఆలోచనతో ప్రభుత్వ విప్ అతడికి జెడ్పీటీసీగా అవకాశం ఇచ్చారన్నారు. కానీ అతడు గెలిచిన తర్వాత అవినీతికి పాల్పడగా విప్ దృష్టికి తీసుకెళ్తే రెండుసార్లు పద్ధతి మార్చుకోవాలని హెచ్చరించారన్నారు. అయినా అతడు మారకపోవడంతో పక్కకు పెట్టారన్నారు. దీంతో గ్రామంలో రైస్‌మిల్లు ఏర్పాటుకు అధికారులను మభ్యపెట్టి ఇసుక వ్యాపారంలో రూ.కోట్లు గడించాడన్నారు. ఎంపీపీ కూడా వైన్స్, అధికారుల వద్ద అవినీతికి పాల్పడడంతో మందలించారన్నారు. ప్రస్తుతం వారు పార్టీని విడిచిపెట్టడంతో మండలానికి పట్టిన శని పోయిందన్నారు. 2014లో ఎమ్మెల్యే వెంట ఎవరూ లేకున్నా విజయం సాధించామని, వీరు పోయినంత మాత్రాన నష్టమేం లేదన్నారు. మండలంలో బీఆర్‌ఎస్ పార్టీకి 10వేల మెజార్టీ తథ్యమన్నారు. అవినీతిపరులు, నీచులు ఎంతమంది వెళ్లినా పార్టీకి నష్టం లేదన్నారు. పార్టీ పరంగా పదవులు అనుభవించిన వారు వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో నాయకులు బాలూనాయక్, శ్రీను, ఎల్లయ్యయాదవ్, రాజు, గోపాల్, శ్రీనివాస్‌గౌడ్, శంకర్, ఎల్లయ్య, బాలస్వామి, మల్లయ్య, రాము తదితరులు పాల్గొన్నారు.

# రామన్నగట్టు రిజర్వాయర్‌తో సస్యశ్యామలం

- ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి
- ఎంజీకేఎల్ఐ పసుపుల బ్రాంచ్ కెనాల్ సీసీ లైనింగ్ పనులకు శంకుస్థాపన

పాన్‌గల్,అక్టోబర్ 6 : రామన్నగట్టు రిజర్వాయర్ నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేసి ఈప్రాంతాన్ని సాగునీటితో సస్యశ్యామలం చేసేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి అన్నారు. మండలంలోని కిష్టాపూర్ గ్రామంలో నిర్మించనున్న రామన్నగట్టు రిజర్వాయర్, ఎంజీకేఎల్ఐ పసుపుల(పాన్‌గల్) బ్రాంచ్‌కెనాల్ సీసీ లైనింగ్ పనులకు శుక్రవారం ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి ప్రజాప్రతినిధులతో కలిసి భూమిపూజ చేశారు. రైతు సంక్షేమమే లక్ష్యంగా సీఎం కేసీఆర్ ప్రభుత్వం అహర్నిశలు కృషి చేస్తుందని తెలిపారు. నియోజకవర్గాన్ని అ న్ని విధాలుగా సాగునీరు, తాగునీరు, వి ద్య, వైద్య, రవాణా రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు సాగుతున్నారని ఎ మ్మెల్యే బీరం పేర్కొన్నారు. అనంతరం మండలకేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో స్పోర్ట్స్ కిట్లను అందజేశారు. కార్యక్రమంలో ఎంపీపీ శ్రీధర్‌రెడ్డి, జెడ్పీటీసీ లక్ష్మి, జెడ్పీ కోఆప్షన్ సభ్యుడు ఎండీ మునిరోద్దిన్, రైతుబంధు సమితి మండల కోఆర్డినేటర్ వెంకటయ్య నాయుడు, మా ర్కెట్‌కమిటీ చైర్మన్ కిషన్‌నాయక్, వైస్ చైర్మన్ సోమ్‌నాథ్‌నాయక్, బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకులు రంగినేని అభిలాష్‌రావు, రఘువర్ధన్‌రెడ్డి, నాయకులు చంద్రశేఖర్‌నాయక్, జ్యోతినందన్‌రెడ్డి, దశరథ్‌నా యుడు, సర్పంచులు, ఎంపీటీసీలు, బీఆర్‌ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## మత్స్యకారుల సంక్షేమానికి పెద్దపీట

పాన్‌గల్,అక్టోబర్ 6 : మత్స్యకారుల సంక్షేమానికి ప్రభు త్వం పెద్దపీట వేసిందని ఎంపీపీ శ్రీధర్‌రెడ్డి, జిల్లా మత్స్యశాఖాధికారి రహెమాన్ అన్నారు. మండలకేంద్రంలోని పొల్కిచెరువులో మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన మ త్స్యకారులకు శుక్రవారం చేపపిల్లలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆయా గ్రామాల మత్స్యకార సంఘాలకు మొ త్తం 6లక్షలు చేపపిల్లలు అందిజేశామని తెలిపారు. కార్యక్రమంలో జిల్లామత్స్యకార సంఘం డైరెక్టర్ శేఖర్, రైతుబంధు సమితి మండలకో ఆర్డినేటర్ వెంకటయ్యనాయుడు, సర్పంచ్ గోపాల్‌రెడ్డి, గుత్తేదారు ఆంజనేయులు, నాయకులు డబ్బావెంకటయ్య, దశరథ్‌నాయుడు, సిబ్బంది వీరేశ్ పాల్గొన్నారు.

## నేడు పొల్కెపహాడ్‌కు మంత్రి రాక

గోపాల్‌పేట, అక్టోబర్ 6 : మండలంలోని పొల్కెపహాడ్‌లో అభివృద్ధి పనులను ప్రారంభించేందుకు శనివారం మంత్రి నిరంజన్‌రెడ్డి గ్రామానికి రానున్నట్లు సర్పంచు వర్నె రజిని, ఎంపీటీసీ మంద రత్నకుమారి శుక్ర వారం సంయుక్త ప్రకటనలో తెలిపారు. సాయంత్రం 6గంటలకు గ్రామంలో నూతనంగా నిర్మించిన అంగన్‌వాడీ భవనం, వాల్మీకి భవనం మంత్రి ప్రారంభించనున్నట్లు వారు తెలి పారు. ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు, గ్రామస్తులు హాజరై కార్యక్రమాలను విజయవంతం చేయాలని వారు కోరారు.

## జీపీ నిర్మాణానికి భూమిపూజ

చిన్నంబావి, అక్టోబర్ 6 : మండలంలోని పెద్దమారూర్‌లో నూతనంగా నిర్మించనున్న గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి శుక్రవారం సర్పంచ్ గోవింద శ్రీధర్‌రెడ్డి భూమిపూజ చేసి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం 500 జనాభా కలిగిన ప్రతి గ్రామాన్ని గ్రామ పంచాయతీగా ఏర్పాటు చేసి పరిపాలనా సౌ లభ్యం కోసం నూతన గ్రామ పంచాయతీల ఏర్పాటుకు రూ.20లక్షల నిధులు విడుదల చేస్తుందన్నారు. అందులో భాగంగానే గ్రామంలో నూ తన గ్రామ పంచాయతీ నిర్మాణానికి శ్రీకారం చుట్టారన్నారు. కార్యక్రమంలో సింగిల్‌విండో చైర్మన్ బగ్గారి నర్సింహారెడ్డి, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసులు, ఉప సర్పంచు బీసన్న, నాయకులు శ్రీనివాసులు, గడ్డం నరహరి, లోకేశ్, మల్లయ్య, పెద్దబాలయ్య, కృష్ణయ్య, తిరుపాలు, నారాయణ, గ్రామస్తులు ఉన్నారు.